4. ''మరియు ముడుల మీద మంత్రించి ఊదే వారి కీడు నుండి;[1]

وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِى الْعُقَدِ ﴿٤﴾

5. ''మరియు అసూయపరుడి కీడునుండి, ఎప్పుడైతే అతడు అసూయపడతాడో!''[2]

وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ﴿٥﴾

## 114. సూరహ్ అన్-నాస్

سُوْرَةُ النَّاسِ

అన్-నాస్: Mankind, మానవులు, జనులు. సూరహ్ అల్-ఫలఖ్ (113)తో పాటు, ఈ సూరహ్ మక్కాలో అవతరింపజేయబడింది. మానవుని హృదయంలో ఉండే కీడునుండి మరియు ఇతరుల హృదయాలలో ఉండే కీడునుండి శరణుకోరుకోమని ప్రబోధించబడింది. దీని ఘనత ఇంతకు ముందు సూరహ్‌లో పేర్కొనబడింది. ఒకసారి దైవప్రవక్త ('స'అస) నమా'జ్ చేస్తూ ఉండగా అతనికి తేలు కుట్టింది. నమా'జ్ పూర్తి చేసిన తరువాత అతను నీటిలో ఉప్పు కలిపి గాయం మీద పూస్తూ అల్-కాఫిరూన్ (109), అల్-ఇ'ఖ్లా'స్ (112) మరియు అన్-నాస్ (114) సూరాహ్‌లు చదివారు. (ముజమ్మ'అ అ'జ్జవాయి'ద్, 5/111). ఇందులో **6 ఆయతులు** ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత
అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1. ఇలా అను: ''నేను **మానవుల ప్రభువు** (అల్లాహ్)ను శరణుకై వేడుకుంటున్నాను![3]

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ﴿١﴾

2. ''మానవుల సార్వభౌముడు![4]

مَلِكِ النَّاسِ ﴿٢﴾

3. ''మానవుల ఆరాధ్య దైవం (అయిన అల్లాహ్ యొక్క శరణు)!

اِلٰهِ النَّاسِ ﴿٣﴾

4. ''కలతలు రేకెత్తించి తొలగిపోయేవాని కీడు నుండి;

مِنْ شَرِّ الْوَسْوَاسِ ۙ الْخَنَّاسِ ﴿٤﴾

---

1. అన్-నఫ్ఫాసా'తి: అంటే ముడుల మీద మంత్రించి ఊదేవారి కీడు నుండి.
2. 'హాసిదిన్: అసూయపడే వాడి కీడునుండి కూడా శరణుకోరబడుతోంది.
3. రబ్బున్: పర్‌వర్‌దిగార్ (ఉర్దూలో), పోషకుడు, చాలా మట్టుకు తెలుగు అనువాదాలలో ఈ పదానికి **ప్రభువు** అని అనువాదం చేశారు. మానవుడు తన తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి వానిని సరిదిద్ది పోషిస్తాడు. మరియు అతని అంతిమ ఘడియ వరకు పోషిస్తాడు. కేవలం మానవుడే కాక సమస్త సృష్టికి కూడా పోషకుడు ఆయనే!
4. ఇటువంటి పోషకుడే వారి సార్వభౌముడు.

الَّذِي يُوَسْوِسُ فِي صُدُورِ النَّاسِ ۝٥

5. "ఎవడైతే మానవుల హృదయాలలో కలతలు రేకెత్తిస్తాడో![1]

مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ۝٦

6. "వాడు జిన్నాతులలోని వాడూ కావచ్చు లేదా మానవులలోని వాడూ కావచ్చు!"[2]

1. అల్-వస్వాసు: అంటే మెల్లని ధ్వనితో మాట్లాడటం, గుసగుసలాడటం. షై'తాన్ కూడా మానవునికి తెలియకుండానే అతని హృదయంలో చెడ్డ ఆలోచనలు రేకెత్తిస్తాడు, ఇదే వస్వస.
అల్-'ఖన్నాస్: నెమ్మదిగా జారుకునే వాడు, అంటే షై'తాన్.

2. ఈ వస్వస - చేసేవారు రెండు రకాల వారు. ఒకరు జిన్నాతులలోని షై'తానులు. అల్లాహ్ (సు.తా.) వాటికి మానవులను, మార్గభ్రష్టత్వంవైపుకు ఆకర్షించే యుక్తిని ఇచ్చాడు. ప్రతి మానవుని వెంట ఒక షై'తాన్ ఉంటాడు. వాడు అతన్ని మార్గభ్రష్టత్వంవైపుకు ఆకర్షిస్తూ ఉంటాడు. ఈ మాట విని ఒక 'స'హబీ (ర'ది.'అ.) ఇలా అడిగారు: "ఓ ప్రవక్తా ('స'అస) ఏమీ? మీతో పాటు కూడా ఒక షై'తాన్ ఉన్నాడా?" అతను జవాబిచ్చారు: "అవును! ఉన్నాడు కాని, అల్లాహ్ (సు.తా.) నాకు వాడిపై ఆధిక్యతనిచ్చాడు అందుకని వాడు నాకు విధేయుడిగా ఉంటాడు. వాడు, నాకు మేలు తప్ప మరొక విషయాన్ని ప్రోత్సహించడు." ('స'హీ'హ్ ముస్లిం).
రెండవ రకమైన షై'తాన్లు మానవులలో ఉన్నారు. వారు, తాము మంచి ఉపదేశం ఇస్తున్నామని చెబుతూ మానవులను మార్గభ్రష్టత్వం వైపుకు ఆకర్షిస్తూ ఉంటారు.
షైతాన్ మానవులనే కాక జిన్నాతులను కూడా మార్గభ్రష్టత్వం వైపుకు ఆకర్షిస్తూ ఉంటాడని మరి కొందరి అభిప్రాయం.